# పెళ్ళయింది...కుదిరింది

— తాజీప్రసాద్



రాజేశ్వరికి పాతికేళ్ళు వచ్చేస్తున్నాయి. రాజేశ్వరి చేతిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ వుంది. రాజేశ్వరి ఉద్యోగంలో చేరలేదు. రాజేశ్వరి పెళ్ళి చేసుకోలేదు. రాజేశ్వరి ఇంటి పట్టునే కూర్చుంటోంది.

ఒక్కగా నొక్క కూతురి జీవితంలో వినోదం విషమించి వెర్రిగా మారిపోయినందుకు రాజేశ్వరి తల్లిదండ్రులకే మతిపోతోంది. కూతురిని ఎలా ఆ ఊబిలోంచి లాగి మాములు ప్రపంచంలో పడేద్దామా అని బుర్రలు బద్దలు కొట్టుకోవడం ప్రారంభించారు.

అసలు ఏమయింది రాజేశ్వరికి.

రాజేశ్వరి టీవీకే అతుక్కుపోవడం మొదలు పెట్టింది.

చక్కని ఇంట్లో చక్కని డ్రాయింగ్ రూమ్‌లో వున్న మల్టీ-ఛానల్ టీవీని తన బెడ్ రూమ్‌లోకి రాజేశ్వరి తెచ్చేసుకుంది. దూరదర్శన్ వారి అధికార ఛానల్స్‌తో పాటు, అందుబాటులో వున్న అన్ని ప్రైవేట్ ఛానల్స్ రావడానికి కనెక్షన్ ఏర్పరచుకుంది. 'యస్' బ్యాండ్‌కి 'యస్' అంది. మంచం గోడకు దగ్గరగా వుంచుకుని, మంచం మీద కూర్చుని గోడకు జార్లపడడానికి మెత్తని తలగడా అమర్చుకుంది. సైంటిఫిక్‌గా హైట్‌ని, యాంగిల్‌ని దూరాన్ని నిర్ణయించి టీవీని వుంచింది. చేతిలో రిమోట్ పట్టుకోవడం మొదలు పెట్టింది. ఇరవయి నాలుగు గంటలూ ఏదో ఛానల్‌లో ఏదో ప్రోగ్రామ్ టీవీ ప్రోగ్రామ్‌ల ఉప్పెన.

రాజేశ్వరికి పెద్ద సమస్య వచ్చి పడింది. ఒకేసారి దూరదర్శన్ వారి రెండు ఛానల్స్‌లోనూ చూడవలసిన ప్రోగ్రామ్‌లు వస్తే ఏం చేయాలి? అదే సమయంలో ఏదో ప్రైవేట్ ఛానల్‌లో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయితే ఏం చేయాలి? రాజేశ్వరికి ముందు పాలుపోలేదు.

రాజేశ్వరి ఫుల్ స్కేప్ బౌండ్ నోట్‌బుక్ కొనుక్కుంది. డి.డి. ఏ ఛానల్‌లో ఏ ప్రోగ్రామ్ ఏ టైమ్‌కి వస్తుందో ఛార్ట్ తయారుచేసింది. ప్రైవేట్ ఛానల్స్‌లో ఏ ప్రోగ్రామ్ ఏ టైమ్‌కి వస్తుందో ఆ వివరాలు వ్రాసుకుంది. ఒకే సమయంలో వివిధ ఛానల్స్‌లో చూడవలసిన ప్రోగ్రామ్‌లు ప్రసారం అవుతూ 'క్లాష్' వస్తే? అదీ ఆలోచించింది. బాగా స్టడీ చేసి ఒక నిర్ణయానికి వచ్చింది. ఒకే సమయంలో వివిధ ఛానల్స్‌లో ప్రసారం అయ్యే ప్రోగ్రామ్‌లని బేరీజు వేసి ఏది చూడాలో తేల్చుకుంది.

అలా విసుగూ విరామం లేకుండా టీవీ వినోదమే జీవితమనుకుంటూ బెడ్‌రూమ్‌నే డైనింగ్ రూమ్‌గానూ మార్చేసుకుంది. 'చప్పున నిద్రలే, ఆలస్యంగా నిద్రపో' అని టీవీకి అనుకూలంగా వుండే పద్ధతిని అలవర్చుకుంది. కాలం విలువ గుర్తించింది!

మెగా సీరియల్స్‌లో ఒక వారం ప్రసారం పూర్తయిన వెంటనే కథ ఎంతవరకూ జరిగిందో నోట్ చేసుకోవడం మొదలు పెట్టింది. పుంఖాను పుంఖాలుగా వస్తున్న సీరియల్స్‌లో సెలెక్ట్ చేసుకుని చూస్తున్నా బుర్రలో అన్నీ కలిసిపోకుండా అలా జాగ్రత్తపడింది. క్విజ్‌ల గురించి పట్టించుకోవడం మానేసింది. ఒకసారి ఏడు వేల రూపాయల విలువగల బహుమతి రాజేశ్వరి నెగ్గిందని ఒక ప్రోగ్రామ్ వారు టీవీ తెరమీద చూపించి, ఆ తర్వాత ఉత్తి చేతులు చూపించడంతో రాజేశ్వరి టీవీ క్విజ్‌లలో చచ్చినా పాల్గొనకూడదని తీర్మానించుకుంది.

రాజేశ్వరి స్నేహితుల ఇళ్ళకి, బంధువుల ఇళ్ళకి, గుడులకి ఆఖరికి ప్రాణంలా భావించే చీరల షాపింగ్‌కి వెళ్ళడం మానేసింది.

రాజేశ్వరి టీవీకే అతుక్కుపోయింది. రాజేశ్వరి జీవితాన్ని టీవీకే అంకితం చేసేసుకుంది. అటువంటి రాజేశ్వరి పెళ్లి తల్లిదండ్రులకి పెద్ద సమస్య అయింది. ఏదైనా సంబంధం తెస్తే ఇష్టం లేని ఛానల్‌లో నచ్చని ప్రోగ్రామ్‌లా కొట్టి పారేసేది.

వెంకట్రామయ్యగారు మటుకు కూతురు రాజేశ్వరికి పెళ్ళి చేసితీరుతాననీ, పెళ్ళి చేసే దాకా కడుపునిండా తిననని, కంటినిండా నిద్ర పోననీ భార్య పార్వతమ్మతో అన్నారు. రాజేశ్వరికి పెళ్లి చేయడం బ్రహ్మకే తరం కాదన్నారు పార్వతమ్మగారు.

ఆ సమయంలో అమెరికాలో సెటిలయిపోయిన ఒక కుటుంబంలో ముప్పయి యేళ్ళ టాప్ సైంటిస్ట్‌కి ఇండియాలో 'మనవాళ్ళ' పిల్లనే వెతుకుతున్నారని తెలిసి రాజేశ్వరి ఫోటో, వివరాలు అన్నీ వెంకట్రామయ్యగారు ప్రాపర్ ఛానల్ ద్వారా పంపించారు. అమ్మాయి నచ్చిందని అమెరికా నుంచి ఇ-మెయిల్ మెసేజ్ వచ్చింది.

## "రాసిపెట్టుంటే తప్పదు కదా!"

'శిల్పాశెట్టి' అమాయకంగా మాట్లాడుతుంది. ఆ అమాయకత్వంలోనే ఇండస్ట్రీలో కొంతమంది దర్శక హీరోల్ని పడగొట్టేస్తుంది.

'భలేవాడివి బాసూ' చిత్రంలో నటించడానికి వెళ్ళిన శిల్ప పత్రికల వాళ్ళతో చాలా సరదాగా మాట్లాడింది. 'ప్రియదత్త' కలిసినపుడు తనే ముందు పలకరించింది. డైరెక్టర్ అరుణ్‌ప్రసాద్ మీకు హాఫెనవర్ రెస్ట్, మిగతా కట్‌షాట్స్ తీసుకుంటాం అని చెప్పాడు. 'శిల్పా' హాయిగా నవ్వుతూ కుర్చీలో కూర్చుంది.

'మనం వీడెవడండీ బాబూ' షూటింగ్‌లో కలిశాం గుర్తుందా!


'ఎస్.... మీరు ఇంటర్వ్యూ కూడ తీసుకున్నారు' అంది ఆంగ్లంలో.

'అపుడు కొన్ని సినిమాల్లో చేస్తున్నట్లుగా చెప్పారు. విరమించుకున్నారా?'

'ఒకేసారి ముమ్మరంగా అవకాశాలు వచ్చినట్లు కనిపిస్తాయి. మనం ఎక్స్‌పెక్ట్ చేసిన సినిమా హిట్ అయితే ప్రాక్టికల్‌గా ఆ మాటలన్నీ నిజమౌతాయి. డిజపాయింట్ చేస్తే ఎవరిదారి వారిది.

"భలేవాడివే బాసూ" చిత్రం గురించి మీరేమంటారు?

"చాలా బాగా వచ్చిందండీ. ఈ సినిమా ఎందుకో డెఫినెట్‌గా హిట్ అవుతుందని అనిపిస్తుంది. అలాగని జోస్యం చెప్పడం కాదు. సినిమా



చేస్తున్నపుడు... కొన్ని మంచి సీన్లు చేస్తున్నట్లు ఫీలయ్యాం!"

"బాలకృష్ణగారి గురించి మీరే మనుకుంటారు?"

"హి ఈజ్ ఎ నైస్ గైడ్... చాలా మంచి స్నేహితుడు. సినిమా చేస్తున్నపుడు చాలా కోపరేటివ్‌గా ఉంటారు. ముఖ్యంగా షూటింగ్ టెన్షన్ ఉండదు!"

"మీరు టెన్షను ఫీలయిన షూటింగ్?"

"మీకు తెలుసుగా. మోహన్‌బాబుగారు టైమంటే టైమే. సెట్‌కి అయిదునిముషాలు లేటుగా వస్తే ఇంక మోహన్‌బాబుగారు పలకరించేవరకు ఒకటే టెన్షను!"

"ఆ అలవాటు మంచిదంటారా?"

"కాదని ఎలా అనగలను. అయినా టెన్షను టెన్షనేగా!"

"ఆంధ్రాలో మీకు నచ్చిన ప్లేస్?"

"ఇంతకుముందు హైద్రాబాద్ అందమైన ప్లేస్ అనుకున్నాను. కాని, విశాఖపట్నం, భీమ్లీ, విజయనగరం లాంటి అందమయిన లొకేషన్సు చూసిన తరువాత చాలా ఎగ్జయిటింగ్‌గా ఫీలయ్యాను."

"ఉత్తరాది తారలకు ఇక్కడ డిమాండ్ ఉంటుంది. ఇక్కడే సెటిలయ్యే ఆలోచన ఏమైనా ఉందా?"

"సెటిల్‌మెంటా! అంతవరకింకా రాలేదు. ఏమో, ఎక్కడ రాసిపెట్టిందో అక్కడుండక తప్పదు కదా! (నవ్వు)

"అందమైన అబ్బాయి ఆంధ్రాలో తారసపడితే రేపేమని పెళ్ళి చేసుకుంటారా?"

"(నవ్వు) పెళ్ళైనా... ఇళ్ళైనా రాసిపెట్టుండాలి కదా! (నిట్టూర్పు).

"ఆల్‌ది బెస్ట్!"

"ఫర్‌మేరేజా?" (మళ్ళీ నవ్వు)

"షాట్ రెడీ అమ్మా..."

"య్యస్. నేను రెడీ సర్. బాయ్!" అంటూ మగరాయుడు సెట్‌లోకి దూసుకుపోయింది శిల్ప.❋

---

మరి రాజేశ్వరిని ఎలా పెళ్లికి వప్పించడం? వెంకట్రామయ్యగారు అదీ ఆలోచించారు. ప్రోగ్రామ్స్ మధ్యన అడ్వర్‌టైజ్‌మెంట్స్ వస్తున్న అదృష్ట సమయంలో రాజేశ్వరికి పెళ్లి విషయం చెప్పారు.

'నథింగ్ డూయింగ్' అంది రాజేశ్వరి. "ఈ ప్రోగ్రామ్‌లకి విడాకులు యిచ్చి నేను వివాహం చేసుకోలేను" అంది.

"నువ్వు విడాకులు ఇవ్వక్కరలేదు" అన్నారు వెంకట్రామయ్యగారు.

"ఎందుకు, ఆయన అమెరికాలో ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండియా వచ్చి ఇక్కడ ఇంట్లో నా ప్రక్కన టీవి ముందు కూర్చుంటారా" అడిగింది రాజేశ్వరి.

"అక్కర్లేదు" అన్నారు వెంకట్రామయ్యగారు.

"అక్కర్లేదా" అడిగింది రాజేశ్వరి.

"ఔను. అమెరికా అనేక విధాల అభివృద్ధి చెందడానికి భారతీయులు ముఖ్యంగా తెలుగు వారు ఎంతో పాటుపడుతున్నారు. రంగుల కార్డులు, పౌరసత్వం తీసుకుని అక్కడ వుంటున్నారు. స్వదేశానికి, స్వభాషకి చెందిన వారిని వివాహం చేసుకుని అమెరికా తీసుకువెళ్లి హాయిగా ఆనందంగా జీవిస్తున్నారు. పురుషులు అమెరికా సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తూ వుంటే, ఇంటి దగ్గర వుంటున్న వారి భార్యలు, తల్లుల గురించి అమెరికా నిర్లక్ష్యవైఖరి అవలంబించదలచుకోలేదు. వారి మాతృభాషలోనే టీవి కార్యక్రమాలు లభించేలాగా భారతదేశంలోని ప్రైవేట్ ఛానల్స్‌తో అక్కడి వారు ఏర్పాటు చేసుకోడానికి అవకాశం కల్పించబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో వున్నా అమెరికాలో వున్నా తేడా ఇక తెలీదు. నీకు లోటు వుండదు" అని వెంకట్రామయ్యగారు విడమర్చి చెప్పారు.

"నిజంగానా నాన్నా" అంటూ రాజేశ్వరి ఎగిరి గంతేసింది. ఆ గెంతే రాజేశ్వరిని భర్త రామకృష్ణతో అమెరికా తీసుకువెళ్లింది.

అయితే పార్వతమ్మగారికి మటుకు గుండె దడ ప్రారంభమయింది. "ఏమండీ...." అంటూ ఏదో అడగబోయింది.

"పిచ్చి మొహమా..... నువ్వు అడగబోయేది నాకు తెలుసు. రాజేశ్వరి పారిపోయి ఇండియా వచ్చేస్తుందేమోనని నీ అనుమానం. అమెరికాలో నేను చెప్పినట్లు ఏర్పాట్లు జరగడం లేదు. అమెరికా వెళ్లిన ఎవరూ ఇండియా తిరిగి రాలేదు. ఇక్కడ టీవిలో వందల సంఖ్యలో ప్రోగ్రామ్‌లు వస్తూ వుంటే అక్కడ అమెరికాలో వేల సంఖ్యలో ప్రోగ్రామ్‌లు వస్తూ వుంటాయి. అయినా ఎవరూ టీవికే జీవితాన్ని అంకితం చేసుకోరు. సమయం, సందర్భం గురించి ఆలోచిస్తారు. ఏ దేశం వారయినా అక్కడి ప్రధాన వెల్లువలో ఆలస్యం లేకుండా కలిసిపోతారు. టైమ్ వేస్ట్ చేయకపోవడం ఆ జాతి ఉగ్గుపాలతో నేర్చుకుంది. రాజేశ్వరి కూడా మారిపోతుంది చూడు" అన్నారు వెంకట్రామయ్యగారు భార్యతో.

నెల రోజుల తర్వాత రాజేశ్వరి నుంచి ఉత్తరం వచ్చింది. అంత పెద్ద ఉత్తరంలో టీవి గురించి ప్రస్తావనే లేదు.

ఆ ఉత్తరం అందరూ అభిమానించే టీవి న్యూస్ రీడర్ స్టయిల్‌లో వెంకట్రామయ్యగారు చదివి భార్యకి వినిపించారు.

"ఒక్క అబద్ధం ఆడి అమ్మాయి పెళ్లి జరిపించడమే కాక అమ్మాయి జీవితాన్నే మార్చారు" అంటూ పార్వతమ్మగారు హాలులోంచి లోపలికి వెళ్లారు. వంటింట్లోకి వెళ్లి టీ చేసి తీసుకు వస్తుందనుకున్న వెంకట్రామయ్యగారికి ఛాయ్ ఛాయలు కనిపించలేదు. పార్వతమ్మగారు బెడ్‌రూమ్‌లోకి వెళ్లి రాజేశ్వరి ప్లేస్ ఆక్రమించారు! ⌘